# లెనిన్ చిత్రపటానికి ఘన నివాళులు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 21**

లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా స్థానిక కోటారెడ్డిభవన్లో లెనిన్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి ఎం వెంకయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు కమ్యూనిజం వ్యాప్తి చెందటంలో ఆయన పాత్ర గొప్పదని అన్నారు. రష్యా సోవియట్ ఉద్యమాల తర్వాత ప్రపంచ దేశాలకి కమ్యూనిస్టు పార్టీలు వ్యాప్తి చెందని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి సమసమాజ స్థాపన కోసం లెనిన్ కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. కారు మార్క్స రచించిన సిద్ధాంతాలను వడపోసి పేద ప్రజలకు అవసరమైన కూడు గుడ్డ గూడు అనే నినాదంతో కమ్యూనిజం వ్యాప్తి చెందటానికి ఆయన కృషి చేశాడు అని అన్నారు. ఆయన ప్రోత్బలంతోనే భారతదేశంలో కూడా కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ జీవితం పేద ప్రజలను సంపన్నులు చేయడం కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయడం ఆయన పాత్ర ముఖ్యమైనదని ఇప్పటికి ఆయన చనిపోయిన ఆయన భౌతిక గాయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలు సందర్శార్థం అందుబాటులో ఉంచారని అంతటి గొప్ప మహా వ్యక్తి కామ్రేడ్లు లెనిన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు, మురళి, ఆనంద్ మోహన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**కందుకూరు పెన్ పవర్, జనవరి 21**

నెల్లూరులో జరుగుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ప్రచార జాతకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు రమణ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభను ప్రజలందరూ జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సిపిఎం కందుకూరు సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ ప్రజల పక్షాన శ్రామికుల పక్షాన నిలబడి పోట్లాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పుట్టిన గడ్డమీద సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ రాష్ట్ర మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సిపిఎం శ్రేణులు పాల్గొంటారని కేంద్ర కమిటీ నాయకులు హాజరవుతారని ఫిబ్రవరి 3వ తేదీన నెల్లూరు నగరంలో మహా ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్, మున్వర్ సుల్తానా, పవన్ కుమార్, మల్లికా, ఎం పద్మ, ఎం ప్రసాద్, డిఎం రాయుడు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

### పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదా.




**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 21.**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా వైయస్ షర్మిలారెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదా కొనియాడారు. ఒంగోలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిలారెడ్డి బాధ్యతలు చేపట్టి మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్కే సైదా మాట్లాడుతూ ఏపీ సీసీ చీఫ్ గా వైయస్ షర్మిల రెడ్డి బాధ్యతలు చేపట్టిన అప్పటినుంచి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా పెద్ద ఎత్తున ఆందోళననిర్వహించిందని అన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నన్నుయమైన ఓటు బ్యాంకు ని చేర్చగలిగిందని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు దర్శి అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త లు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకటకృష్ణారెడ్డి, ఉ ద్దండి మల్లికార్జున, బొడ్డు సతీష్, గోరంట్ల కోటేశ్వరరావు సుధీర్ వర్మ,సుబ్బారావు, ఉంగరాల శ్రీనివాసరావు, ఎస్.కె రసూల్, దళిత నాయకులు విజయేంద్ర బహుజన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాలలో పాల్గొన్న

# టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల వాలంటీర్లు





**కందుకూరు పెన్ పవర్, జనవరి 21:**

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు కందుకూరు పట్టణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాలలో స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. కందుకూరు పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు విద్యార్థులు రోడ్డు భద్రతపై నినాదాలు చేసుకుంటూ, ప్రజలకి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీగా వెళ్లారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పోలీసులకు సహకరించాలని, రోడ్డు భద్రత అనేది ప్రజలందరి బాధ్యత అని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ షేక్ షానాజ్ బేగం ప్రసంగిస్తూ యువకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, ప్రమాదాలు జరగకుండా మనమే జాగ్రత్త వహించాలని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు, పట్టణ ఎస్ఐ సాంబ శివయ్య, రూరల్ ఎస్ఐ మహేంద్ర నాయక్, టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, జడ్పీ హైస్కూల్ బాయ్స్ గర్ల్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం వైపు

# రైతులు మొగ్గు చూపాలి





**కందుకూరు పెన్ పవర్, జనవరి 21**

రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి రాము సూచించారు. మండలంలోని మోపాడు, మాచవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రస్తుతం వరి రకం కె ఎన్ ఎం 1638 చిరు పొట్ట నుండి కంకి దశలో ఉందని కావున రైతులు పైపాటుగా వేసే కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి యూరియా 50 కేజి మరియు పొటాష్ 20 కేజీలు ఒక ఎకరానికి వాడాలనీ, అవసరాన్ని బట్టి యూరియా వాడకాన్ని తగ్గించి వేసుకోవాలని, మార్కెట్ లో యూరియా, డి ఎ పి బదులు నానో యూరియా నానో డి ఎ పి అందుబాటులో ఉన్నాయని వాటిని పైపాటుగా పిచికారీ చేసుకోవచ్చని తెలిపారు.పొగాకు వేసే రైతులు రాబోయే రోజుల్లో పొగాకు మార్కెట్ తగ్గే అవకాశం ఉంది కావున పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని తెలియజేసారు.రబీ సీజన్లో వేసిన పంటలు అన్నిటికీ సంబధిత గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరారు. తదుపరి మాచవరం గ్రామంలో ఎద్ల సీనా రెడ్డి వరి పొలంలో డ్రోన్ మిషన్ తో పిచికారీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. డ్రోన్ ద్వారా రైతుకి నీరు,సమయం కూలీ ఖర్చు తగ్గుతుందని ఒక ఎకరానికి 10 లీటర్ల నీటితో 5-6 నిముషాల లోపు 15 అడుగుల రేడియస్ తో పిచికారీ చేస్తూ మిషన్ ఆటోమేటిక్ లేదా మానువల్ గా పని చేస్తుందని తెలిపారు. పై కార్యక్రమంలో రెండు గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ. రమణయ్య, సి. హెచ్. రోని రెచ్చల్, వ్యవసాయ మార్కెట్ యార్డు అసిస్టంట్ కె. అశోక్ రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ చంద్రమోహన్



**కందుకూరు పెన్ పవర్, జనవరి 21**

ప్రభుత్వం ఉచితంగా కల్పించే పశు ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏడి చంద్రమోహన్ కోరారు. మంగళవారం మండలంలోని పందలపాడు, పాలూరు గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈకార్యక్రమం లో దూడలు, గేదలకు డివర్మింగ్ మందులు, కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్స్, చూడి పరీక్షలు సాధారణ వ్యాధులకు మందులు, ఖనిజ లవణాల మిశ్రమమును పశు పోషకులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్, మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్, పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు, గ్రామ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి, సురే. ప్రభాకరరెడ్డి, వినోద్ రెడ్డి పశు పోషకులు పాల్గొన్నారు.



# విరిగిపడిన విద్యుత్ స్తంభానికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు

**ఇస్లాంపేటలో చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్ పై పడ్డంతో విరిగిన విద్యుత్ స్తంభం.**

**విద్యుత్ సరఫరా నిలిపివేయటంతో తప్పిన ప్రమాదం.**

**కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన విద్యుత్ అధికారులు సిబ్బంది.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 21**

కొమరోలు లోని ఇస్లాంపేటలో గల విద్యుత్ లైన్ పై చెట్ల కొమ్మలు విరిగిపడిన సంఘటనలో విద్యుత్ స్తంభం ఒకటి విరిగిపడింది. ఇస్లాం పేటలోని స్మశాన వాటిక వద్ద విద్యుత్ లైన్ మరమ్మతులు చేస్తున్న సందర్భంగా సమీప చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్ పైపడ్డాయి. దీనితో ఇస్లాంపేటలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద గల విద్యుత్ స్తంభం విరిగిపడింది .అయితే ఆ సమయానికి విద్యుత్ సరఫరా నిలిపి ఉన్నందువల్ల ప్రమాదం తప్పింది. అయితే విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కొమరోలు పట్టణ విద్యుత్ శాఖ ఏఎల్ఎం మాల్యాద్రి, ,జేఎల్ఎంలు షేక్ నూర్ అహ్మద్, సుబ్బరాయుడు తదితరులు యుద్ధ ప్రాతిపదికన విరిగిపోయిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీనితో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు .విరిగిపడిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి యుద్ధ ప్రాతిపదికంగా కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఇస్లాంపేట వాసులు సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందిని అభినందించారు.

## కారుణ్య నియామకం - జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 21**

కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన నావూరి రామకృష్ణ మరణానంతరం 12 ఏళ్ళ తరువాత రామకృష్ణ అన్న ఏడుకొండలుకు కారుణ్య నియామకం క్రింద జిల్లా కలెక్టర్ ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు సమక్షంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఏడుకొండలుకు అటెండర్ గా నియామక ఉత్తర్వుల్ని అందజేశారు.

